Regd. No M. 1118

విడిపత్రిక వెల ఒకఅణా

ఆటో స్కూల్
(మద్రాసుగవర్నమెంటు కోర్కె మైనదీ)
51 జనరల్ పోస్టాఫీసు రోడ్డు, మద్రాసు 2.
15-7-50 తెరవబడును. ప్రవేశములు 30-6-50 లో ముగియును. ఎస్. ఎస్. ఎల్. సి. లేదా దానికి సమానమైన విద్యార్హతలు అబ్బాయిలు సర్టిఫికేటు తీసుకుని గొప్పవారు. రోజు 2 సంగంటి ఓనర్సుకు ప్రయివర్లకు కార్ ప్రయివింగు నేర్పబడును.

ఆంధ్రపత్రిక

సపత్ లోషన్
రాయలు, గజ్జి, ఎగ్జిమా మొదలగు చర్మవ్యాధులకు అమోఘమైనది. ప్రతి దోబీ అమ్మబడును.
SAPAT & CO.,
113, Cavel St. (9a)
BOMBAY 2.

The Andhra Patrika, Madras. } సంపుటము 37, సంచిక నెం. 45 వికృతి సం॥ వైశాఖ బ॥ చతుర్దశి సోమవారం 15-5-1950 {Founder: K. Nageswara Rao

దక్షిణాపథాన్ని భాషాప్రయుక్తంగా విభజిస్తే ఉత్తరభారతదేశానికి ఉపద్రవం

'ఐక్యకేరళ' అమాంతం అవతరించదని ఎర్నాకులం బహిరంగసభలో సర్దార్ పటేల్ ఉద్ఘాటన

'ఇండియా మరొక చైనా కావడంకల్ల'

దాక్షిణాత్యులు త్వరలో హిందీ నేర్చుకోవాలని ఉపప్రధాని ఉద్బోధ

ఎర్నాకులం, మే 13: ఐక్యకేరళ రాష్ట్రం చెట్టున పండిన పండులా ఒక్క ఊపుతో రాలి ఒళ్లోపడాలని కొందరు అభిప్రాయపడుతున్నట్టుంది. కాని ఈ విధంగా అభిప్రాయపడుతున్నవారు ఒక్క విషయం గమనించటంలేదు. ముందు వెనకలు చూడకుండా తొందరపడి ఉరుకులు పరుగులు పెడితే, దానివల్ల ఉత్తరోత్తరా ఎటువంటి బృహత్తర సమస్యలు ఉత్పన్నమౌతాయో వీరు ఆలోచించినట్టు కనపడదు. ఈ పని వీరనుకుంటున్నంత సులభంకాదు. బాధ్యతగల వ్యక్తులు ఒకచర్య తీసుకొనేముందు దానివల్ల కలిగే ఫలితం పర్యవసానాలను సాంతం విచారించి మరీ పనికి దిగాలి. దక్షిణ దేశాన్ని భాషాప్రయుక్తంగా పునర్విభజించి ఆంధ్ర, తమిళ, కన్నడ, కేరళ రాష్ట్రాలను సృజించాలని కొందరి అభిలాష. కాని దక్షిణాదిన ఈ పనిచేస్తే, ఉత్తరాన, పశ్చిమాన దీనిమూలంగా ఎటువంటి పర్యవసానాలు సంభవిస్తవి అన్నది ఒక్కరూ విచారించినట్టు కనపడదు; విచారించక పోగా, ఆసంగతి వీరికి పట్టినట్టుకూడా లేదు," అని భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేలు తన వేళ సాయంత్రం ఇక్కడ లక్షమంది జనం గుమిగూడిన బహిరంగసభావేశంలో ఉపన్యసిస్తూ అన్నారు:-

"జాతిని సంఘటిత పరచగోరుతున్నవారు అనుసరించవలసినమార్గంకాదిది. భారతదేశము యొక్క భాగధేయాన్ని భవిష్యత్తాన్ని ఎవరికైతే మీరు అప్పగింత పెట్టారో వారియందు మీరు విశ్వాసం ఉంచాలి. అదను రాగానే చేయవలసిన పని వారు చేసి తీరుతారని నమ్మండి. నిజానికి మీ యోగక్షేమాలు అభివృద్ధికావటం కన్న మాకు కావలసింది గాని కోరుకోదగిందిగాని ఏముంది? మీ స్థితిగతులను బాగుపరచటానికే మేము జన్మాదారభ్య పాటుపడ్డాము. జీవితాంతమూ ఇదే మా కర్తవ్యంగా పెట్టుకుని పనిచేస్తాము. కాబట్టి వెంటనే సాధ్యంకాని విషయాలగురించి ఊరికే ఆరాటపడి ప్రయోజనం ఏమిటి? ప్రస్తుతం ఉన్నదానిని జీర్ణించుకోటానికి ముందు ప్రయత్నించాలి. అది జీర్ణించుకొని మళ్లీ ఆకలైనప్పుడు కొత్త ఆహారంకోసం వెదుకులాట ప్రారంభించవచ్చును. ఇప్పుడుమాత్రం తిన్నది హరాయించుకోటానికి ప్రయత్నించాలి అని కూడా హెచ్చరించారు.

సర్దార్ పటేల్ ఇంకా ఇలా ఉద్బోధించారు:

"రాష్ట్రాలూ భాషలూ అటూ విడిదాలను సృష్టించుకోటానికి తమకంతకూ మనమందరమూ ఏకజాతివారం భారతీయులం అన్నదే ప్రధానంగా పరిగణించాలి. ఆసేతు హిమాచల పర్యంతంగా అఖండమైన సంస్కృతిని ఐకమత్యాన్ని సృష్టించటానికి మనం ప్రయత్నించాలి. ఇదే మన కర్తవ్యం. ఇదే మన ధ్యేయం. ఇదే మన లక్ష్యం. ఇదే మన ఆశయం. ఇదే మన ఆదర్శం. ఇదే మన ఆకాంక్ష. ఇదే మన ఆశ

ఉరి తీసిన పులి వైదొలగిపోయింది

బందిపోట్లపేరుమీద పోలీసులు పిల్లలను వాగానును ఏమాత్రంలోనూ అమ్మరాదని రాష్ట్ర ప్రభుత్వం రిత్తరువు చేసింది.

దూమపానంలేనే తంబాకుల ఇవి పిల్లర రక్షణల విడుదలుంగా. అసలు సరదాపడినే జాగ్రత్త వహుకోవలసి వస్తుంది!

• • •

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాన్ని గవర్నరు రద్దుచేసినందువల్ల ప్రజాసంగతి ఆలోచనల తీర్మానానికి కాలవ్యయం వచ్చింది.

ప్రసంగ చెబుతూనే సంతకంగారికి పంపించింది!

• • •

న్యాయ, కార్యనిర్వాహక విభజనను సమ్మ, కర్నూలు, విశాఖపట్నం జిల్లాల్లో అనుక్రమం 15 నుండి అమలుజరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులిచ్చినది.

కార్యనిర్వాహకం ఇవ్వ న్యాయంలో సమిత్రం లేదన్నమాట!

• • •

విశాఖపట్నం మునిసిపాలిటీ అయిదుగురు రూపాయిల అప్పు ఉపసంహరించుకోవడానికి చన్న రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించింది.

అప్పుచేయడానికి సమ్మతించి నందువల్ల కంటే చేసిన అప్పును రద్దుచేయడానికి సమ్మతించకుండా ఉంటే ఇంకా ఎక్కువ సహాయం చేసినట్లవుతుంది.

• • •

రాష్ట్రకాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశములో మాట్లాడుచూ నాయకు రాజీనామా వరకూ మాటలాడవలసినది.

ఏంతుడుగారు మాటలతో ఆడారు గాని మాటలాడనేవని వారి ప్రసంగమే పై వారికి బుజువుచేయగలదు.

* * *

కాశ్మీరు యుద్ధభూమిలో 'మ్యాప్పిడి'కి పాకిస్తాన్ భారతదేశముల ఒప్పందమైనది.

—రాయిస్తుంది వార్త.

యుద్ధరంగంలో సూర్యుడి ప్రారంభమైన 3 రోజుల నాంది కాదుగదా!

• • •

ఆయుర్వేద మూలికాపద్ధతిగానైనా కొంతమందుకు భూమిని ఏర్పాటుచేయగలమని తెనాలి వద్దలో మంత్రి దంగ్రిచౌళిగారు వాగ్దానం చేశారు.

ఇక వకుపుడు వాటికై లవే — వైద్యుల సహాయంలేక — చిత్రపడుకొనడానికి వీలు ఏర్పడుతుందన్నమాట!

• • •

"ప్రాయశ్చిత్తమిలో రంగుల పరిశ్రమాభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించే సమిత్రం ప్రభుత్వం ఒక ప్రత్యేక ఉద్యోగిని నియమించింది.

ఎన్నికలు సమీపిస్తున్నవి గనుక రంగుల పరిశ్రమ రాష్ట్రమంతటా వృద్ధికావాల్సి ఉంది. మనకబడిన ప్రాంతం కాబట్టి ముందు రామల సీమ ప్రదేశం అభివృద్ధిచేయవలసివచ్చింది కాబోలు

• • •

"శాస్త్రిగారు నాలో వచ్చినదనగా 'నేను కమ్యూనిస్టునే; నాలో ఎట్లు వచ్చినదు' అంటిని. అయన తన రాజకీయములను మార్చుకొంటిననెనని" అని మేయరు నాగేశ్వరరావుగారు రాష్ట్రకాంగ్రెసు సమావేశంలో చెప్పారు.

ఇంతవరకూ ప్రజల మెంబరుకి ప్రమోజనం లేక ప్రజాప్రతినిధులు చెప్పడమూ ఉండవచ్చు శాస్త్రిగారు. నాగేశ్వరరావుగారు చెప్పింది నిజంగానదనవారికి దీక్షేదు.

"అసలు మొదలూ కలిపి మంత్రిపదవ్ని ఎక్కువరిగే ముందు తత్వాలే చూసిపోతవి" అంటారు కాశ్వరరావుగారు.

తత్వాలు చూసిపోతే మరాడు ఎలాగూ నమనిపోతవి!

* * *

"స్వతంత్రభారతదేశంలో రాజకీయాలు ప్రాధాన్యం ఇవ్వరాదు" అని ఒరిస్సా మాజీ ప్రధానమంత్రి మహారాజగారు ఉద్బోధిస్తున్నారు.

ఏరుదాటం గురువు చెప్పకగదమ్మన్నట్లు అని మహారాజగారు అభిప్రాయం కావచ్చు

• • •

"అమెరికా పిల్లలు అందాలబొమ్మలను తయారు చేసింది. ప్రమాదంలో చిక్కుకొన్న కుక్కలకు పెద్ద దాంబులను ఏర్పాటు చేసింది."

—వాయిస్ ఆఫ్ అమెరికా.

రంగ్రినిమించిన రాయబార్లు! ఇవి పిల్లల ఆటబొమ్మలయినా అవి బొమ్మలు పిల్లలే కావచ్చు.

• • •

"అధ్యాత్మికవాదంలో మునుగుతేవుంటే" అంటాడు ఆచార్య వినోబాభావేగారు

అయితే దేవాదాయ శాఖ మన ఆర్థిక మంత్రి మానవుల ఆలయానికి వస్తుంది చేయవచ్చు నన్నమాట.

• • •

భారతదేశం చైనాదాన్ని పోలినదాని ఒక ప్రధానమంత్రి నెహ్రూ వర్ణించారు.

అందుకే చైనాకమ్యూనిస్టులు ఇండియా మర్గాన పరోక్షగమిస్తున్నారు.

* * *

"ఇండియా—చైనా పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నది."

ఫ్రెంచి కమిషనర్ ప్రకటన.

కాబట్టే ప్రాచ్య కలహంవారానికి ఉపయోగపడుతూ ఉంది; ఎక్కడానికి మనస్సు లేకపోతే.

—సంచారి.

మాస్కోలో ట్రిగ్వీలీ

రష్యావిదేశాంగమంత్రితో సంభాషణ

మాస్కో, మే 13: అయిక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ట్రిగ్వీలీ రష్యాకువచ్చి నిన్న రష్యావిదేశాంగ మంత్రియగు ఆండ్రి గ్రోమికోగారితో మాట్లాడిరి. ఆసమయంలో కాన్‌స్టాంటిన్ టంకంతోగారు హాజరైయుండిరి. భద్రతామండలి స్థిరపరిశీలనలందు సైగారికి అనిస్థానం సెక్రటరీగా పనిచేయుచున్న రష్యను ప్రముఖుడు యీ కాన్‌స్టంటిన్ టంకంతోగారు, టిగ్వీలీగారు గతి మాసము అమెరికాలో లేక్‌సక్సెస్‌లోని అయిక్యరాజ్యసమితి కార్యాలయము నుండి బయలుదేరిరి. అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమానుగారితోను, బ్రిటిష్ ప్రధాని అట్లీతోను, ఫ్రాన్సు ప్రెసిడెంటయిన ఆరియోలతోను జూట్లాడివచ్చిరి.

ఒరిస్సా మంత్రివర్గము

శాఖల విభజన

కటకము, మే 13: నూతన ఒరిస్సామంత్రులు నిర్వహించవలసిన శాఖలను విభజించిరని శేషమాధ్యాహ్నము వలువడిన ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది.

ప్రధాని నవ కృష్ణమహాపాత్రగారు ఆర్థిక శాఖ, వ్యవసాయము అడవులు, స్థానిక స్వపరిపాలనము, సహకారము, ఎన్నికలు, పశువు పుకగుదుగ్రహాన్ బాగోలియోను వీక్షకరించిరి. ఇతర మంత్రులకు ఈ క్రింది శాఖలు పంగబడినవి:— నిత్యానంద కనుంగో: హోం శాఖ, న్యాయశాఖ పరిశీలనశాఖ, పశ్చిమాయల అభివృద్ధి ప్రణాళిక.

పంచాది లింగరాజ్ మిశ్రా: విద్య, ఆరోగ్యము.

లాల్ రంజిత్ సింగ్ బారియా: కొండజాతులు, గ్రామాభివృద్ధి.

శ్రీ రాజకృష్ణబోస్: రోడ్లు నిర్మాణము, ఇరిగేషను, నుతిగినీటి వారుదల, విద్యుచ్ఛక్తి.

శ్రీ సదాశివ త్రిపతి: రెవన్యూ, పన్నులు, రవాణా.

శ్రీ పంచాది సెనాపతి ప్రధాన: వాణిజ్యము, కార్మిక, ప్రచారశాఖలు.

ఈ నిధిజనలో అహోరాత్రపత్తికి ప్రాధాన్య మెయంగబడినది. అభివృద్ధిశాఖను గెంపుగా విభజించిరి. ఈ శాఖలో అంతర్గతమైన, ప్రాంతీయము ప్రాంతీయ అభివృద్ధి శాఖలు మంత్రి నాయకత్వమునకు అప్పగించిరి. ఈ శాఖలకు కమిషనరు గారికి ప్రత్యేక శాఖలను అనగా పరిశ్రమలు, ప్రణాళికయు ప్రాధి.

గుడివాడదగ్గర ఒక రైతు హత్య

ఇద్దరి అరెస్టు

గుడివాడ, మే 12: గుడివాడకు 2 మైళ్ల దూరంలో వున్న బొమ్మలూరులో నిన్న జరిగిన ఆసు గ్రామస్థుడు తన పొలములో జనకట్టలకు కాపలా వుండగా 10 వ నేటి రాత్రి అతనిని ఎవరో హత్యచేశారు. ఈరినికయిస్సు ఘనూరు 60 సంవత్సరములు. అతనివంపై ప్రాథమిక పర్కిలో ఇన్‌స్పెక్టరు కె. సత్యనారాయణగారు లింగం వంకటరత్నం, వల్లభనేని కృష్ణయ్యలను అరెస్టుచేసిరి. మరొక ఆసామి పట్టి కలిగిన ఇంకటనారాయణరాజు పరారీలో వున్నాడు. పై ఆసామి జనకులు కోయించి, ఇంతవరకు పొలములోనే పోగుపెట్టివుంచారట. ఈ జనకు గొడవలిలించుటకు అంకెకు క్రింద మంచిగ్రామ ప్రముఖులు జరిగిన సమావేశంలో వ్యవసాయము అడవులు, పశుపోషణ సహకారశాఖలు ప్రధాని స్వీకరించి ప్రాథమికోన్నతపాఠశాలలో ఆధ్యక్షత వహించి నారాయణదాసు త్యాగరాజకవుల గారు ఇంకా పల్లెటూరి శాఖలను అనగా పరిశ్రమలు, ప్రణాళికయు ప్రాధి.

కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాల్లో కమ్యూనిస్టు చర్యల తగ్గుదల

గోపాలరెడ్డిగారి ప్రకటన: పోలీసులతో సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి

విజయవాడ, మే 13: కమ్యూనిస్టు పీడిత జిల్లాలైన కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాలలో పరిస్థితి క్రమంగా మెరుగుపడుతున్నదని ఈ మధ్య కొద్దిరోజులుగా జరుగుతున్న సంఘటనలు సూచిస్తున్నవి. ఈ జిల్లాలలో ప్రత్యేకించి శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్నవి.

ఇటీవలి కమ్యూనిస్టు ప్రాబల్యగల సంఘంవారి స్వాధీనపరచుకొన్న ప్రధానమంత్రి మంత్రివర్గం పై ముద్రలు వేస్తూనే ఈ విషయం గూర్చి ప్రకటించారు. ఆ గ్రామాలకు వెళ్ళిన పోలీసులు తిరిగివచ్చి అన్ని వర్గాల వారితోనూ సంప్రదించి ఈ విషయం నిర్ధారించినట్లు తెలిపారు.

ఇటువంటి పరిస్థితిని ఏర్పరచి, పోలీసులకు సహకరించకుండా ప్రజలు తిరుగుబాటు లేవదీస్తే, కొనసాగింపు సంఘాలు ఇతరప్రదేశాలలోకూడ, ముఖ్యంగా కృష్ణా, గోదావరి, గుంటూరు, తిరుపూరు, నెల్లూరులలో ఏర్పడి, బలంగా పనిచేస్తే, కళ్లోలం చాలవరకు తగ్గిపోగలదని ఆయన చెప్పారు.

శాంతిభద్రతలు పటిష్టంగా లేకపోతే ఏ రంగంలోను మనం అభివృద్ధిసాధించలేము. ప్రజల సహకారంలేనిదే పోలీసులు సమర్థంగా పనిచేయలేరు. అంగుళితీర్థప్రజలు, ముఖ్యంగా కళ్లోలిత ప్రాంతప్రజలు గ్రామరక్షణ దళాలు ఏర్పరచుకుని దేశంలో చెలరేగే అరాజకశక్తుల విధ్వంసాలలో పోలీసులతో సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రపోలీసులు సమర్థతకో, విశ్వాసానికో కష్టాల పెరుగుతూ చేస్తున్నారు వారిని శాంతిపరుతున్నాను." అని మంత్రిగారు ప్రసంగం చాలించారు.

దౌలత్‌రాం రాజీనామా

ప్రెసిడెంటు ఆమోదం

న్యూఢిల్లీ, మే 13: భారత ప్రభుత్వ ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ జయరాందాసు దౌలత్ రామ్ గారు పెట్టిన రాజీనామాను నిన్నటి, రిపబ్లిక్ అధ్యక్షులు రాజేంద్రప్రసాదు అంగీకరించి నట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటన తెలియచేస్తున్నవి.

యని, అదివరకు తిప్పక వారిని పట్టుకోవాలని వంకయ్యఇంటివద్ద చేస్తారట. ఈ జనపక్షట్ట తప్పకుండానికి పోలీసులు ఈ హత్యకు కారణం అయివుంటారని తెలుస్తున్నారు. (వ్య. వి.)

వెలువేలు కమ్యూనిస్టు దాడికేసు

మచిలీపట్నం, మే 12:

కృష్ణాజిల్లా ఆడిషనల్ సెషన్సు కోర్టులో కెలుపోలు కమ్యూనిస్టు దాడి కేసు విచారణ జరుగుతున్నది. సెషన్సు జడ్జి శ్రీ పి. యస్. నరసింహారావు అయ్యంగారు నిన్న పోలీసు సాక్షులు కొన్ని పేరుమీద జరిగిన దాడులు, తగిలిన గాయములు, స్వాధీనము చేసిన వస్తువులు ఘనూరు 6 పోలీసులతో పూర్తి అయినవి. కోర్టువారు నిన్న జరుగుతున్న ఈ నెల 23 గాని 24 వ తేదీలలో విచారణ జరుపబడునని తెలియచేస్తున్నారు. (వ్య. వి.)

చైనా పూర్వ భాగంపై జాతీయసేనల దాడి

టోకియో, మే 13: జాతీయప్రభుత్వ సైనికదళం ఒకటి చైనా ప్రధాన భూభాగంపై దక్షిణాంగ్ నాన్కింగ్‌లో పాంగ్‌కి దక్షిణంగా దాడిచేసి, పంగ్‌కి పట్టణాలను దాటుకుని ప్రధానమైన ప్రదేశాలను ఆక్రమించినట్లు ఇక్కడి వర్గాలు తెలిపినవి. ఈ దాడి ఆక్రమణలు ఇప్పుడు ఆగిపోయినట్లు తెలిసినవి. పాంగ్‌ఘర్‌లోనే రహదారిని స్వాధీనం చేసుకోవటమే కాగా.

వాషింగ్టన్, మే 13: అమెరికాలో తెనుపుచేసిన అధికారులు 2.3 బిలియన్లు గడ్డించవలసిన చేరు ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం తెలియజేసి తీరవలసి వస్తుంది.

అంతేగాక కొన్ని రాష్ట్రాలు పెట్టిన బిల్లులలోను ఇప్పటికే కాన్సెప్టు మూసివేయడం జరిగినట్లు తెలియచేసింది.

అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కాన్సెప్టులు గత 30 మంది వ్యక్తులకు ఇచ్చినట్లు గా ఇంకా ఇవ్వవలసి వచ్చినట్లు తెలియజేస్తున్నారు.

హరిజనోద్ధరణ

మదనపల్లి (చిత్తూరు) మే 12: [illegible] పురం (తెంపిలూరు) [illegible] (మద్రాసు) [illegible] కాపీ, మంగళగిరి (మద్రాసు) ఈ 5 లోట [illegible] పెట్టుటకు [illegible] కాన్సెప్టులు [illegible]

స్వాయత్త ఉద్యమం

న్యూఢిల్లీ, మే 13:

మే	32.44/32.44	జూలై 32.58/32.59
అక్టోబర్	31.10/31.20	నవంబర్ 31.03/31.05
జనవరి	31.04/31.09	మే 31.07/31.07
జూలై	30.81/30.81	అక్టోబర్ 29.54 బా.

బిల్లింగ్ కూలరు	28.29
అక్టోబర్ (కనిష్ఠధర)	31.25
(గరిష్ఠధర)	31.07

ప్రాధాన్యం

అగ్నిదేవానికూ రాజ్యాంగ అర్థగణితి వివరాలు

[illegible] (ఆస్ట్రేలియా) [illegible] (ప్రాంతాలు) [illegible] ప్రాంతాలు, పట్టణాలకు అవసరాలు, వ్యవసాయోత్పత్తి పెంచకోవలసి, వ్యవసాయోత్పత్తి పెంచిన పంటకు [illegible] ప్రతినిధులు పరిశీలిస్తారు, [illegible] అభివృద్ధి కాలేదిన పంటకు [illegible] వారు [illegible] వివరాలు [illegible] నిర్ణయించి [illegible] ఇవ్వడం జరుగుతుంది.

మీ తెలివిగల రాజకీయం రాష్ట్రప్రధాన మైనదనిపించుకోవడానికి ఇదొకటి. సమాజపు నిర్మాణాలు కల్పించే ప్రణాళికలు, వాటిజనాభా, ప్రస్తుతి వ్యవసాయార్థిక పరిస్థితులు ఈ క్రింద వివరాలను బట్టి గ్రహించవలసి వీలవుతుంది.

ప్రాంతాల వివరణ

నేపాల్: విస్తీర్ణం: 54 వేల చ0 మైళ్లు. జనాభా: 65 లక్షలు దక్షిణప్రాంతంలో అధికం మక్కువ; ఉత్తరాన జనపదాల ఉమగులు, వరి ధాన్యం పండుతుంది.

టిబెట్: విస్తీర్ణం 4 లక్షల 70 వేల చ॥ మైళ్లు జనాభా: 30 లక్షలు. ఉన్ని, నూలుపట్టు, ధాన్యం ఎగుమతి చేయబడి.

బర్మా: విస్తీర్ణం: 2 లక్షల 42 వేల చ॥ మైళ్లు. జనాభా: 1 కోటి 70 లక్షలు జనసాంద్రతపైగా అరణ్యప్రాంతం. పంట: ముఖ్యంగా వరి. సాగుకాని భూమి: 30%. అరణ్యం, తేకు, తుగ్రు నూనెగింజ, పత్తి, ధాన్యం అనే ఖనిజాలు లభ్యమవుతున్నవి.

సింహళం: విస్తీర్ణం: 25 వేల చ॥ మైళ్లు జనాభా: 70 లక్షలు

అరణ్యప్రాంతం: 20%

మొత్తంపంటలు: వరిసంట: 25%

తేయాకు: 21%

కొబ్బరి: 15%

ఖనిజాలు: గ్రాఫైట్

ఇండోచైనా: విస్తీర్ణం: 2 లక్షల 81 వేల చ॥ మైళ్లు.

జనాభా: 2 కోట్ల 70 లక్షలు

అరణ్యాలు: 60%

పంట ముఖ్యంగా వరి: 10%.

ఖనిజాలు: బొగ్గు; టంగ్‌స్టన్; క్రోమైట్; మరి ఇనుము.

థాయిలాండ్: విస్తీర్ణం: 2 లక్షల చ॥ మైళ్లు

జనాభా: 1 కోటి 80 లక్షలు

అడవులు: 60%

వరిసంట: 10%

ఖనిజాలు: తేకు

మలయా: విస్తీర్ణం: 51 వేల చ॥ మైళ్లు

జనాభా: 50 లక్షలు

అడవులు: 60%

పంట: రబ్బరు: 20%

ఖనిజాలు: ఇనుప బాక్సైట్; మరి ఇనుము; టిన్ ధాతువు.

ఇండోనేషియా: విస్తీర్ణం: 7 లక్షల 35 వేల చ॥ మైళ్లు

జనాభా: 7 కోట్ల 60 లక్షలు

జనాభాలో వరిసంట: 50% మొత్తం పంట 70%

ఖనిజాలు: తేకు బాక్సైట్; మరి ఇనుము

ఫిలిప్పైన్స్: విస్తీర్ణం: 1 లక్ష, 15 వేల చ॥ మైళ్లు.

జనాభా: 1 కోటి 92 లక్షలు

అడవులు: 60%

వరిసంట: 15%

పొగాకు సాగుభూమి: 20%

ఖనిజములు: బంగారం; రాగి; మాంగనీస్; మరి ఇనుము

ప్రెంచి [illegible]: విస్తీర్ణం: 13 వేల [illegible]

జనాభా: 4 లక్షలు

పంట: రబ్బరు

[illegible]: 90%

[illegible]: విస్తీర్ణం: 18,-00 చ॥ మైళ్లు

జనాభా: 60 లక్షల 80 వేలు

[illegible]

[illegible]: విస్తీర్ణం: 6 చ॥ మైళ్లు

జనాభా: 1,50,000

పూర్వ పరిచయలేక పరమపదాభిముఖుడైన

కోకినాడ, మే 11: [illegible] 70 వేల [illegible] ఇచ్చు [illegible] ఇంటి ఇచ్చటం [illegible] ఇరిగిన ఈ [illegible] ఇరిగిన, [illegible] ఇచ్చు [illegible] ఇచ్చు [illegible] ఇచ్చు

పటేల్ ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

త్నించాలి. ఎర్నీ ఆడిగినట్లు తిరువాంకూర్ కొచిన్ మైనార్టీలనుగురించి చాలా గొప్పగా చెబుతారు. ఇవి స్వదేశీ సంస్థానాలన్నిటికన్న ఎక్కువగా పురోగమనం సాధించినవి. ఇదివరకు నేను మైనారిటీలకు అనేక కార్యాయాలు వెబ్లాసుగానికొచిన్ కువాన్కూర్లకు రావటం పడింది కాదు. మూడ్రాన్నం చే ఈ సంస్థానాలలో జాతీయోద్యమం ఏ విధంగా నడుస్తున్నదీ కనిపెడుతూ ఈ సంస్థాన ప్రజల కష్టసుఖాలలో మానసికంగా పాలుపంచుకుంటూ వచ్చాను,

మీ భాష నాకు రానందుకు విచారిస్తున్నాను. నేను మీతో ఇంకా ఒక విజాతీయ భాషలో ప్రసంగించవలసి రావటం శోచనీయమైన విషయం. భాష భావాలకు వాహకం; విజాతీయభాషలో ప్రసంగించటం శ్రోతలకు వక్తకు నడుమ భావాలకు అవరోధమేగాని మార్గంకాదు. ఇంగ్లీషు మొదలైన విదేశభాషలను వ్యవహరించే జనం దక్షిణాదిన ఉన్నంతమంది భారతదేశంలో మరెక్కడాలేరు. దాక్షిణాత్యుల అవసరాన్ని గమనించే, ఇంగ్లీషుకు రాజ్యాంగంలో మరో 15 ఏళ్ళపాటు స్థానంకల్పించటం అయినది ఈ నర్ణీత వ్యవధికి పిలైనంత ముందుగానే జాతీయభాషను మీరు అభ్యసించాలి. కాకపోతే మీరు వెనకబడిపోయే ప్రమాదంఉంది. జాతీయభాష సేర్వనివారిని రాష్ట్రాలలోగాని కేంద్రంలోగాని ఉద్యోగాల్లోకి తీసుకోటం మున్ముందు దుష్కరం అవుతుంది.

తిరువాన్కూరు కొచ్చిన్ సంస్థానాధిపతులు ప్రజలకు అధికారం దత్తతచేసిన కమ కర్తవ్యాన్ని నెరవేర్చుకున్నారు. దైనందిన పరిపాలనలో వారు ఇక మీద జోక్యము కల్పించుకోరు. ప్రజల యోగక్షేమాలను సానుభూతితో కనిపెడుతూ ఉండడంమటుకే వారి కర్తవ్యం. అధికార ప్రదానం జరిగిన కొత్తలో, భారతదేశాన్ని ఇంత సులభంగా పునస్సంఘటితపరచ గల్గుతామని ఎవ్వరూ కలలో కూడా అనుకోలేదు. మనం సాధించిన కార్యం మహత్తరమైనగనటంలో సందేహములేదు. ప్రస్తుతపు తరంవారికి దీని ప్రాధాన్యం సంపూర్తిగా గోచరించకపోవచ్చును గాని భవిష్యచ్చరిత్రకారులు ఈ మహత్తరమైన సంఘటనకు సరిగా విలువ కట్టగలరనే నానమ్మకం. మన ఈ భారత భూమిలో ఒక మహర్షి, మానవ సేవా పరాయణుడైన ఒకమహాత్ముడు అవతరించి వృథా రక్తపాతం లేకుండా అవసర దక్షభారం తెచ్చిపెట్టకోకుండా స్వాతంత్ర్యాన్ని సాధించటం ఎలాగో మనకు నేర్పాడు. ఆయనమార్గదర్శకత్వాన స్వాతంత్ర్యాన్ని మనం సులభంగా సాధించగల్గాము. ఆయనవల్ల మనం పొందగల్గిన లాభం అంతా పొందిన వెంటనే మనము ఆయన్ని పట్టుకొని చేతులారా ప్రాణాలు తీశాము. ఈ ఘోరమైన కృతఘ్నతకు ప్రపంచం అంతా నిర్ఘాంత పోయింది. ఆయన మృతి ఆయన దృష్టిలో మంచిదిగానే కనిపించి ఉండవచ్చునుగాని మన దృష్ట్యామాత్రం అది ఒక ఘోరమైనఅత్యాచారం. భారత జాతి బతికున్నంతకాలం సిగ్గుతో తలవంచుకోనట్టు చేసే పాపిష్టి కార్యం ఇది. గాంధీజీ బోధనలను విస్మరించకద్దనీ ఆయన చూపెట్టిన మార్గాన్ని ప్రాణరిపోయినా సరే విడనాడకద్దనీ ప్రజలకు నా విజ్ఞప్తి.

ఇప్పుడు పరిపాలనాధికారం మన చేతుల్లోకి వచ్చింది. విదేశదాస్యం విడుమరి అయిపోయింది. మన భవిష్యత్తును పాడు చేసుకున్నా బాగుచేసుకున్నా ఆ బాధ్యత మనదే. ఇదివరకు సాధించిన స్వాతంత్ర్యంతో మనం సంతృప్తిపడి ఊరుకుందామా? ఊరుకోట్టయితే స్వాతంత్ర్య మాధుర్యాన్ని మనం సంపూర్తిగా ఆస్వాదించలేము. కేవలం పరదేశ దాస్యనివారణ స్వాతంత్ర్యంకాదు. అసలు పనంతా ముందే ఉన్నది. స్వరాజ్యమనే మహాసౌధాన్ని ఈపునాదిమీద మనం లేవనెత్తాలి.

వయోజన వోటింగుహక్కు ఒక్కొక్కప్పుడు అపకారంకూడా కావచ్చును. ప్రజలు విజ్ఞానవివేకవంతులై వోటింగు హక్కును సక్రమంగా వినియోగించనేర్చినవారైతేతప్ప లేకపోతే దానివల్ల మేలుకన్న చెడుగే ఎక్కువ దాపురిస్తుంది. సరియైనధోరణిలో ప్రజలకు విద్యగరపి వివేకవంతుల్నిగా చెయ్యటం మనధర్మం. ఇంతవరకు మనమీపని మట్టుకోలేదు. మనం మున్ముందుగా ఈ పని దగిలేనేగాని లాభంలేదు. ప్రజలను తప్పుదార్లు పట్టకుండటానికి కాచుకుని ఉన్నవారిసంఖ్య లెక్కలేదు. ఎడాపెడా పది బాంబులు విసిరి, పరిగెత్తిపోయేవారిని దారుణంగా కనపడ్డవాళ్లనల్లా హత్యలుచేస్తే చైనాలో మాదిరిగా ఇక్కడకూడా భూలోకస్వర్గం అవతరిస్తుందని కొందరు యువకులు దురాశ ప్రాయపడి నక్సలిజానికి దిగుతున్నారు. జరిగిన వినాశంలోంచికోలుకొని అగ్నిసంధూళిమీద నూతన రాజ్యాన్ని పునర్నిర్మించుకోవటానికి చైనాకు కొన్నిదశాబ్దాలయినా పడుతుంది. తుంల పరస్పరహత్యాకాండ ప్రస్తుతిస్వంపం అనే వాటివల్ల ఏదేశానికి ఉజ్జ్వలంగా మనదేశానికి మంచివాటిల్లదు.

భారతదేశం అనేకరాష్ట్రాలకు అనేక మతాలకు పుట్టినిల్లు. అనేకరాష్ట్రాలలోంచి అనేకసంస్కృతులలోంచి ఒక్క సంస్కృతిని ఒక్కజాతిని మనం సృష్టించి పెంచిపోషించాము. అనంతమైన వైవిధ్యంలోంచి అసాధారణమైన ఐక్యతను మనం నిర్మించాము.

దేశంలో యువకులు కొందరు తప్పదోవన పోతున్నా రెందుకేతి? పరిస్థితులు ఇప్పుడు మారిపోయినవనీ, దేశానికిస్వాతంత్ర్యం వచ్చిందనీకూడా గ్రహణలేకుండా ప్రవర్తించడం చింతగాఉంది. పోలీసులను పోలీసుఆఫీసర్లను చంపితే వారికేం ఒనగూడుతుందో తెలియకుండా ఉంది. పోలీసులు పరప్రభుత్వప్రతినిధులుకారుగా ఇప్పుడు? పోలీసులు మనస్వంత మనుష్యులే. వారి పని వారు సరిగా నిర్వర్తించకపోతే, వారిని తక్షణ మేగా బర్తరఫు చేసే అధికారం మనచేతిలో ఉందిగదా అటువంటప్పుడు వారిని చంపడం ఎందుకు? బందిపోట్లు ఖూనీలుచేసి పిస్లవం లేవదీద్దామని గనుక వారు అనుకుంటుంటే అది చాలా పొరపాటు అని చెప్పాలి. అరవృష్ట పళాత్తు ఇటువంటి ఉలిపి చేష్టలకు చలించిపోయేది కాదు మన కేంద్రప్రభుత్వం. ఇండియా చైనా కాదు. మనకు దేశములో గట్టి ప్రభుత్వం ఒకటి ఏర్పడి ఉంది. కాని ప్రభుత్వం ప్రజలలో ఎర్నీ అనవసరంగా అణచిపెట్టడానికి ఇష్టపడదు. పరిస్థితులు విక్కట్టమైతేతప్ప ఈపనికి దిగం.

ఇటు కేరళంలోను అటు కాశ్మీర్లోను ఇటు కళింగవార్ నుంచి అటు మణిపూర్వరకు దేశాన్ని పాలించే బాధ్యత మనమీద ఉన్నది. భారతదేశం ఇంతసుసంఘటితమైనఖండంగా ఇదివరకెన్నడు ఏర్పడియుండలేదు. ఈ ఏకీకృత భారతవనిని మనం ప్రాణపణంగా రక్షించుకోవాలి. ప్రపంచమంతా అచ్చెరువుపడేట్టు భారతదేశాన్ని ఐశ్వర్య సంపదలతో తులతూగే ఒక సుందరవనంగా నిర్మించాలన్నదే మా ఆశయం. కాబట్టి ఈ యువకులు భారతజాతి తత్వానికి సరిపడని ఏవిజాతీయసిద్ధాంతాన్ని ప్రవేశపెట్టజూచినా, దేశం అంతా దాన్ని ప్రతిఘటించటానికి ఏకమై నిలుస్తుందని గుర్తించాలి. దేశ సంపదను హెచ్చుతగ్గులు లేకుండా సమానంగా పంచిపెట్టాలని కోరటం సబబే కాని పంచిపెట్టడానికి సంపద ఏది? దేశంలోఉన్న దారిద్ర్యాన్ని పంచిపెట్టమని ఎవరూకోరరు గద! కనుక ఐశ్వర్య సౌభాగ్యాలను సృజించటం మనమొదటి కర్తవ్యం, ఆతర్వాత పంపిణీసంగతి విచారించవచ్చు. ప్రజలు అధికోత్పత్తిచేసి దేశ సౌభాగ్యాన్ని పెంపొందించాలి. మనకు అపారమైన సహజ సంపదలు ఉన్నవి. వీటి నన్నిటినీ బాహిరపరచి వినియోగంలోకి తెచ్చుకోవాలి. కమ్యూనిజం పేరిట హత్యలు దొంగతనాలు చేయటం కమ్యూనిజంకు మచ్చతేవటమేగాని ఇంకోటి కాదు. హంతకులు తస్కరులు కమ్యూనిస్టులుకాజాలరు. అటువంటివారి నా పేరుపెట్టి పిలవటం కమ్యూనిజానికి నామర్దా, ఇంగ్లండులో కమ్యూనిజం వుంది; కాని అక్కడ ఇండియాలో లాగా హత్యలుదోపిళ్లు జరగటంలేదే! ఇక్కడి కమ్యూనిజం పెరిత్తలు వేసింది. రైలు పట్టాలు ఊడదీసి, రాకపోక సౌకర్యాలు విధ్వంసం చేస్తుంటే ప్రభుత్వం ఏమీ చెయ్యకుండా ఊరుకోవలసిందేనా? అటువంటి దౌర్జన్యాలు జరుపుతున్నవారికి స్వేచ్ఛ ఇవ్వటం స్వాతంత్ర్యం అనిపించుకోదు. దేశంలో ఇటువంటి విధ్వంసక చర్యలు జరగనిస్తుంటే బైట మన పేరు ప్రతిష్ఠలు ఏంకాను? స్వాతంత్ర్యానికి అనర్హులుమని నలుగురు మన నిందించుచు నవ్విపోతారు. కమ్యూనిస్టులకు నిజంగా ఆత్మవిశ్వాసం ఉంటే పద్నాలుగు ఎన్నికల్లో పోటీచేసి ప్రజలను తమవైపుకు తిప్పుకోటానికి ప్రయత్నించమనండి. వయోజన వోటింగు హక్కు వచ్చింది. గనక వారికి ఆక్షేపణ ఏమి ఉండటానికి వీల్లేదు. కాని దౌర్జన్య చర్యలను విడనాడకపోతే మటుకు వారికి ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉండదు.

కమ్యూనిజాన్ని నిషేధించాలని కోరుతున్నవారు కూడా ఉన్నారు. కాని దేశ గత్యంతరం లేనిస్థితిలో తప్ప అంతటి కఠినచర్యకు దిగటం మాకు అభిమతం కాదు.

రాజ్యాంగబద్ధమైన పద్ధతులకు కట్టుబడి ఉంటే వారిని అవసరంగా బాధించాలని మాకు లేదు. కాని అట్టి పద్ధతులు వారికి రుచించని యెడల ఎన్నికల్లోనే కాదు ఇతర రంగాలలో కూడా వారికి అవకాశం ఉండదు. దౌర్జన్యవాదులను పట్టుకోవటం పోలీసుల పనేగదా అని మీరు ఊరుకోనుండరాదు. మీకు దొరికినవారిని మీ బంధువులనైనాసరే పోలీసులకు పట్టి ఇవ్వటం మీ విధి.

కాంగ్రెసు మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టింది. మీ ఓటు దానినీ పెంచి పోషించినవారే. స్వాతంత్ర్యం వచ్చిందనగా అనిదానిని ఇప్పుడు తిరస్కరించటం యుక్తంకాదు. రాజ్యపరిపాలనను కాంగ్రెసుకన్న సమర్థంగా నిర్వహించవలసిన పార్టీలేదైనా ఉంటే వాటికి అధికారం అప్పగించటంలో తప్పులేదు. కాని ఈ మార్పు నాగరకమైన పద్ధతిలో క్రమంగా జరగనివ్వండి. కమ్యూనిజం అని కమ్యూనిజం అనీ దొంగపేర్లు పెట్టుకొని ఈ పనిచేయ నవసరంలేదు.

హిందూమతానికి ముప్పువచ్చిందని ఈ రాష్ట్రప్రజలు ఆందోళన చేయటంచూస్తే చిత్రంగా ఉంది. హిందూమతానికి ఏవిధమైన ప్రమాదమూ సంభవించే అవకాశం లేదు. కొత్తపార్టీలను లేవదీయటానికి దుష్టమైన పద్ధతులు అవలంబించకండి.

మీ ప్రభుత్వం తప్పదోవన పోతోందని మీకు తోచినట్లయితే, వారి మనస్సు మార్చటానికి ప్రయత్నించండి. కేంద్ర ప్రభుత్వానికి కూడా పర్యవేక్షణాధికారం ఉన్నది. కాని కేంద్ర ప్రభుత్వం ప్రతిదానికి జోక్యం కల్పించుకున్నట్లయితే అది మీకే అప్రతిష్ఠ. మంత్రులు ప్రజల మాట వినకపోయినట్లయితే, వారిని మార్చే అధికారం మీ చేతులోనే ఉన్నది. వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు జగన్నాథరథం బయలుదేరింది, అందు దాని వక్రాలకింద తక్కినపార్టీలు అన్నీ నగ్గునగ్గు అయితీరతవి. మనకు బలీయమైన కేంద్ర ప్రభుత్వము సామరస్యంగా వ్యవహరించే రాష్ట్రప్రభుత్వాలుకొంతకాలంపాటుఅవసరం, దేశంలో ఐక్యతను సామరస్యాన్ని సృష్టించటానికి మీరు సర్వశక్తులూ కృషిచేయాలి, భారతదేశం పటంలో కేరళదేశం అట్టడుగున కనిపిస్తుంది; కేరళదేశం భారతవనికి పునాదివంటిది పునాది పట్టుగా ఉండి దుర్బలమైతే సౌధంకుప్ప కూలిపోతుంది గనుక కింది నుంచే బలంగా కట్టుకురావటం మొదలు పెట్టాలి. కేరళ ప్రజలు తమవ్యవహారాలను తాము సరిగా దిద్దుకోగలరనీ ఎన్నికష్టాల్లో ఇబ్బందుల్లో కూడా అనురాగసామరస్యాలను వదలుకోరని పేరు తెచ్చుకోవాలని నా ప్రార్థన."

ఎర్నెస్టు బెవిన్

రాబర్టు షూమన్

ఆగ్నేయాసియా దేశాలకు అగ్రరాజ్యాల సహాయం

విదేశాంగ మంత్రిత్రయ నిర్ణయం

లండన్, మే 13 : లండన్‌లో జరుగుతున్న అగ్రరాజ్యత్రయ విదేశాంగ మంత్రుల సమావేశం నేటితో పూర్తి అయింది.

ఈ సమావేశంలో వీరు ఆగ్నేయ ఆసియాలోని స్వతంత్ర దేశాలను బలపరచడానికిన్నీ, అవసరమైతే సహాయంచేయడానికిన్నీ నిశ్చయించారు.

సమావేశం పూర్తి అయిన అనంతరం వెలువడిన అధికారప్రకటనలో తాము కమ్యూనిస్టు ఇంపీరియలిజాను బయటపెట్టడానికి పోరికిన సాధకాళాన్నల్లా వినియోగించుకోగలమనీ, ఆగ్నేయ ఆసియాలో ఇందువల్ల కలుగుతున్న విపర్యాసాన్ని తాము గుర్తించే వున్నామని, వారు స్పష్టంచేసారు.

ఆ ప్రకటనలో ఈల్లావున్నది: లండనులో సమావేశమైన మూడు అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులు ఆగ్నేయ ఆసియాలో ప్రవర్తిల్లుతున్న పరిస్థితులనుగూర్చి చర్చించారు. అక్కడ స్వతంత్ర రాజ్యాలు కొన్ని తలఎత్తడంగూడా వారు గమనించారు. పోతే ఈ దేశాల సరిహద్దుల్లో కమ్యూనిస్టు సామ్రాజ్యవాదం విస్తృతి పొందడంవల్ల, దానివల్ల ఫ్రెంచివారికి ఒక కొత్త సమస్య ఏర్పడటంగూడా వీరు గుర్తించారు. అందువల్లనే ఈ దేశాలకు సహాయం చెయ్యాలని, వాటిని బలపరచాలని వీరు కృతనిశ్చయులైనారు.

ఈ ప్రాంతం అంతా పూర్తిగా వెనకబడివున్న సంగతి వీరికి తెలియనిది కాదు. ఆ కారణంచేత ఆ ప్రాంతాల్లో జనసామాన్యం జీవితప్రమాణం వృద్ధి అయ్యే విధంగా అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలనికూడా వీరు ఆలోచిస్తున్నారు.

ఈ ప్రాంతంలో ప్రస్తుతం ప్రవర్తిల్లుతూవున్న పరిస్థితి తీవ్రమైనదని అనడంలో వారిలో భేదాభిప్రాయంలేదు. అందువల్ల ఇంతవరకు వారు వేరువేరుగా తీసుకొన్న చర్యలను అవలోకించి, ఇకముందు ఈపరిస్థితి సర్దుబాటుచేయడానికి అవసరమైన చర్యలను తీసుకోవడంద్వారా తమ బాధ్యతలను ఎట్లా నిర్వహించాలో అన్నదాన్ని గూర్చి వీరు సమాలోచనలు జరిపారు. ఈ సమాలోచనలకు ఫలితంగా వీరు ఈ ప్రాంతాల్లో జరుపుతున్న చర్యల్లో ఒకరితో ఒకరు సహకరించుకోవాలని, సమయంచిక్కినప్పుడల్లా కమ్యూనిస్టు సామ్రాజ్యవాద స్వరూపాన్ని బట్టబయలుచేస్తూ వుండాలని వారు నిశ్చయించుకొన్నారు. వారి అభిప్రాయంలో ఈ కమ్యూనిస్టు వాదం పైకి జాతీయవాదాన్ని, జాతీయవాదులను బలపరుస్తున్నట్లు కన్పించినా, అసలు వుద్దేశం ఆయా ప్రాంతాల్లో తమ పట్టును విస్తృతం చేసుకోవాలన్నదేనని ఈ ప్రకటనలో స్పష్టంచేయబడింది.

ఇంతేకాక ప్రపంచ అన్ని ప్రాంతాల్లోను తాము అనుసరిస్తున్న విధానాలలోని ముఖ్యసూత్రాల విషయంలోగూడా ఏకాభిప్రాయులైవున్నట్లు ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

డీన్ అచిసన్

జర్మనీ భవిష్యత్తుపై నిర్ణయం

లండన్, మే 13 : జర్మనీగూర్చి తాము చేసిన నిర్ణయాలను ప్రపంచానికి వెల్లడి చేయడానికి ముందు పశ్చిమ జర్మనీ రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ కొనరాడ్ ఎడినోర్‌కు పంపడానికి అగ్రరాజ్యత్రయ విదేశాంగ మంత్రులు నిశ్చయించేశారు.

యూరప్‌లో జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధాన్నిగూర్చి మూడురోజులుగా జరిగిన చర్చలకు ఫలితంగా ఈ నిర్ణయాలు జరిగాయి. వీటిని రేపుప్రకటించవచ్చునని అనుకుంటున్నారు.

పోతే ఈ విషయాన్ని ఇట్లా దాచి వుంచడానికి కారణం ఏమిటో? ఇవ్వాళ్ళ రాత్రి ప్రకటిస్తారు, అయినా జర్మనీగూర్చిన నిర్ణయాలపుముందు జర్మనీకి తెలియజెప్పి తరువాతనే ప్రపంచానికి వెల్లడి చేయడం యోగ్యమని వీరు భావించినట్లున్నా, అందుకోసమే ఇట్లాదాన్ని వెంటనే వెల్లడి చేయకుండా ఆపినట్లున్నా అభిజ్ఞులు సేర్కొంటున్నారు.

ఇవ్వాళ్ళ ఉదయంతో వీరు మూడు రోజులుగా జరుపుతున్న సమాలోచనలు ఒక అంతానికి వచ్చాయి మధ్యాహ్నం జరిగిన సమాలోచనలలో హాలండు, బెల్జియం- లక్సంబర్గు విదేశాంగ మంత్రులు గూడా పాల్గొన్నారు, కొత్తజర్మన్‌పథకాన్ని గూర్చిన వివరాలు తెలుసుకొన్నారు. ఈ పథకంలో ఈ దేశాలకు బహు బంధించిన కొన్నిటిని కూడా పూర్తిగా ఇంకా వల్ల వ్యక్తపరచ వున్నారు.

ఇవ్వాళ్ల మధ్యాహ్నం ఈ విదేశాంగ మంత్రులకు, వీరు నియమించిన 2 కమిటీలు గూడా సమావేశమైనాయి. ఇందులో ఒక పంచుంవారు పశ్చిమ పారిశ్రామిక సహకారపద్ధతిని అమెరికా, కెనడాలతో కలపాలని, ఇది మార్చిలో పథకం అంతమైన తర్వాత జరగాలనీ చర్చలు జరిపారు. రెండో సమూహం ఉత్తర అట్లాంటిక్ సమాధానంలో ఉద్భవమైన సైనిక వ్యూహపు సమస్యలగూర్చి చర్చించింది.

సామన్ హర్షం

లండన్, మే 13: ఫ్రెంచి, జర్మన్ భారీ పరిశ్రమలను కలిపి నడపడాన్ని గూర్చి ఫ్రాన్సు సిద్ధంచేసిన పథకాన్ని చూచి బ్రిటన్ హర్షించిందని ఫ్రెంచివిదేశాంగమంత్రి షూమన్ వెల్లడిచేశారు.

ఈపథకాన్ని జీన్ మొనే రచించారు. ఆయన ఈవారాంతంలో బ్రిటన్‌కు వస్తున్నారు.

ఆయన వచ్చేలోపుగానే, ఆపథకంలో వున్న కొన్ని ముఖ్యాంశాలను, దానివుద్దేశాన్ని షూమన్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ వెల్లడి చేసారు. ఐరోపాలోని బొగ్గు ఉక్కు పరిశ్రమలను కలిపి నడుపుతూ, ఆఫ్రికా మొదలైన ప్రాంతాల్లోని పలుపరరాజ్యాలకు సంయుక్తంగా సహాయ పడుతూ వుండాలనేది ఈ పథకంయొక్క ఉద్దేశ్యమని ఆయన అన్నారు.

అసలు ఈ పథకం ట్రూమన్ సభాపతి చతుస్సూత్ర ప్రణాళికలోని మూలసూత్రాలను దృష్టిలో వుంచుకొనే తయారుచేయబడినట్లు షూమన్ చెప్పారు. కాని దానిలో కన్నా ఇందులో కొత్త విశేషం ఒకటి వున్నది. ట్రూమన్ ప్రణాళిక ప్రకారం దళిత దేశాలకు జరిగే సహాయ కార్యకలాపంలో ఐరోపారాజ్యాలకు గూడా చేయి ఉండాలన్న సూచనే ఆ క్రొత్త విశేషమని, ఆయన అన్నాడు.

పోతే పథకంలో ఎన్నిరాజ్యాలు చేరితే అంత మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. అట్లా జరిగినట్లయితే, ప్రపంచంలో ఆర్థిక స్థయిర్యాన్ని చేకూర్చడం సాధ్యమౌతుందని ఆయన తలిస్తున్నారు.

అయితే రష్యా దాని ఉపగ్రహరాజ్యాలవచ్చి ఇందులో చేరవలసిందని ఆహ్వానిస్తారా? అని ఒక విలేఖరి షూమన్‌ను ప్రశ్నించాడు. ఇందులో చేరే రాజ్యాలలోని బొగ్గు, ఉక్కు పరిశ్రమలను పరిశీలించగల అధికారాన్ని ప్రాతిపదికగా పెట్టుకొని, అట్లా ఆహ్వానించడం జరుగుతుందా? అని ఆ ప్రశ్నకు ఆ విలేఖరి ఇంకో తోకను గూడా తగిలించాడు. షూమన్ ఈ ప్రశ్నకు నవ్వుతూ సమాధానం ఇచ్చారు. ఇందులో రష్యా గాని, దాని ఉపగ్రహరాజ్యాలుగాని, ఆ ప్రాతిపదికమీద జేరదలచుకొనేపక్షంలో అయితే వారుగూడా తమ పరిశ్రమలను పరిశీలించే అధికారం ఇతర రాజ్యాలకు కల్పించాలి; అందుకు వారు అంగీకరిస్తే, వారిని ఆహ్వానించడానికి అభ్యంతరం ఏమీ లేదు. అని షూమన్ అన్నాడు.

సంతానంగారి ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

రక్షింపవలసినదని తలచి వారి నుద్బోధించిరి. ప్రజల రక్షణవిషయములో అప్రమత్తులై యుండవలెనని యిటీవల రైల్వే శాఖమంత్రి గోపాలస్వామి అయ్యంగారు ఉద్బోధించిరని అయన చెప్పుచు జాగరూకత యెంతవసరమో ఈసభ రైల్వేపనివారికి తెలియచెప్పనని అరిచిరి.

భారతదేశ ఆర్థికవ్యవస్థలో రైల్వేలు అత్యంత ప్రాధాన్యము వహించుచున్నవని మంత్రి చెప్పెను. దేశము యొక్క ఆర్థికజీవనమునకు రైల్వేలు మార్గములు మాత్రమేగాక దేశప్రజలధనము ఈరైల్వేలలో విశేషముగా పెట్టుబడియైనదని, రైల్వేలు ప్రజలవని ప్రజలకు బాధ్యులగు ప్రభుత్వమువారు వాటిని నిర్వహించుచున్నారని చెప్పిరి.

రైల్వేలు పరిశ్రమలన్నిటికంటె ప్రాధాన్యము వహించుచున్నవనుటకు మంత్రి లెక్కలుచూపెను. భారతదేశమునందలి 29 ముఖ్యపరిశ్రమల మొత్తం పెట్టుబడి 5643 పొక్టరీలతోకూడిన 29 పరిశ్రమల పెట్టుబడి 404 కోట్ల రూపాయలైయుండగా ఈ పరిశ్రమలన్నియు కలిసి 16,33,553 పనివారిని నియోగించుచుండగా రైల్వేల పెట్టుబడి 50,643 కోట్లని, రైల్వేలలో పనిచేయు వర్కర్ల సంఖ్య 9 లక్షలని చెప్పిరి. తక్కిన పరిశ్రమలు పెట్టుబడి పెట్టిన ద్రవ్యమునకు యిబ్బడిగా రైల్వేలు పెట్టుబడి పెట్టినవనిరి. భారత కార్మిక ప్రపంచములో రైల్వేకార్మికుల స్థానము అనల్పమనిరి. కనుక రైల్వేలు సమర్థముగా, తక్కువ వ్యయముతో పనిచేసి, ప్రజల అనురాగమును యితోధికముగా చూరగొన్న యెడల ఇంకా క్రొత్త పరిశ్రమలను జాతీయము చేయవలెనను వాదమునకు బలముండునని యు, ఇట్లుగాక రైల్వేలు ప్రజలకు సంతృప్తిపరచని యెడల భారత ఆర్థికవ్యవస్థ ఒకవంక పెట్టుబడిదారులకు మరియొకవంక నిష్ఫలవాదులకు కమ్యూనిస్టులకు యుద్ధరంగముగా మారునని రి. ఈ రెండు అతివాదములను విసర్జించి దేశము శీఘ్రముగా, శాంతముగా ఆర్థికాభివృద్ధి జెందినప్పుడే దేశమునకు శ్రేయస్సు కలుగునని రి. గాంగ్‌మెన్ దగ్గరనుండి రైల్వేశాఖమంత్రివరకు అందరు ప్రజల సేవకులని జ్ఞాపకముంచుకొనవలెనని రి. రైల్వేల యజమానులు వానిని ఉపయోగించువారునగు ప్రజలను రక్షించుట రైల్వే వ్యవహారములు సమర్థముగా జరుగునట్లు చూచుట ప్రయాణము సుఖకరమగునట్లు చూచుట, దొంగతనములు లేకుండా చూచుట రైల్వేపనివారి ప్రాథమిక విధులని రి. ప్రజల ధన ప్రాణములకు, తాము ధర్మకర్తలని ప్రతి రైల్వేపనివాడు తలచి, తన ధర్మకర్తృత్వ బాధ్యతను నిర్వహింపవలెనని రి. రైల్వేపనివారిని విశ్వసించవచ్చునను నమ్మకప్రజలకు కలిగినయెడల ప్రభుత్వమువారు పనివారి చరమమైన కోర్కెలను అంగీకరింపకుండజాలని రి. ప్రజల సహాయము, సహృద్భావములేనిది. రైల్వేపనివారు ఏమియుసాధించజాలరని రి రైల్వేవారికి కష్టములనేకములున్నవని, వారి పరిస్థితులు తినకుగూడ సంతృప్తికరముగాలేవని మంత్రి చెప్పుచు జాతీయ పరిశ్రమను నిర్వహించువారు ఆదర్శప్రాయులను యజమానులుగా నుండవలెనని రైతులను నిర్వహించువారు తలచుట విధి అనిరి. రైల్వేవారికి యిండ్లుకట్టించుటకు, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రసూతి, శిశురక్షణాలయములు మున్నగువాని నిర్మాణమునకు రైల్వేవారు చేయుచున్న కృషిని వివరించిరి. రైల్వేవారుండు కాలనీలో పారిశుధ్యమునకు, విద్యుచ్ఛక్తి సరఫరాకు, వినోదమునకు, విశ్రాంతికి చేసిన సదుపాయములను మంత్రి వివరించెను. రైల్వేవర్కర్లకు కడుపునిండ అన్నము, కట్టుకొనుటకు పుష్కలముగా బట్ట, యుండవలెనని, వారు సుఖజీవనము చేయవలెనని తాను వాంఛించుచుండెనని, వైమనస్యకర్తలకు, విచ్ఛిన్నశక్తులకు తావొసంగకుండా కృషిచేసిన యెడల ఈ లక్ష్యము తప్పక సిద్ధించునని మంత్రి చెప్పెను. రైల్వేవర్కర్ల స్థితిగతుల అభివృద్ధి చాలావరకు దేశ ఆర్థికాభివృద్ధిపైనను, జాతీయాదాయము పెరుగుటపైనను ఆధారపడియుండుననిరి. వర్కర్ల కోర్కెలను తీర్చుటకు రైల్వేశాఖవారు తీవ్రకృషి చేయుచుండిరని, జాయింటు సలహాసంఘమువారి 86 సలహాలలో 23 సలహాలను ప్రభుత్వమువారు అంగీకరించిరని, 8 అంశములు విచారణలోనున్నవని, 5 స్వల్ప సలహాలు నిరాకరింపబడెనని మంత్రి చెప్పెను. దేశ ఆర్థికస్థితి క్లిష్టముగా నున్నను రైల్వేపనివారి గృహనిర్మాణమునకై చాలా ద్రవ్యము నెచ్చింపబడెననిరి. రైల్వేపనివారు పరపతి సంఘముల నేర్పరుచుకొనుట తమ అభిమత మనిరి. కార్మికుల దృక్పథమును అర్థము చేసికొని, వారి కోర్కెలను సాధ్యమైనంతవరకు తీర్చుటకు ఈ రెండు సంవత్సరములలో తీవ్రకృషి జరిగెననిరి.

రైల్వే యూనియనుల విషయమునను ఫెడరేషన్ల విషయమునను మంత్రి ప్రభుత్వ వైఖరిని వివరించుచు కనీసము కొంతమంది సభ్యులున్న యూనియన్లను, ఫెడరేషన్లను, విద్రోహచర్యలతో సంబంధములేని యూనియన్లను, ఫెడరేషన్లను గుర్తించుట ప్రభుత్వ విధానమనిరి. ఆ. భా. రైల్వేపనివారి ఫెడరేషను ఈ రెండు షరతులను పూరించుటచేత గుర్తింపబడెనని జాతీయ రైల్వే ఫెడరేషనులో గూడ తగినంతమంది సభ్యులు చేరుదురని ఆశించిరి. తగినంతమంది చేరినయెడల ప్రభుత్వమువారు దానిని గుర్తించెదరనిరి.

"ఆహారధాన్యాల కంట్రోల్ రద్దుకు ఇది అదనుకాదు"

పరిశీలక సంఘంవారి సిఫార్సులు

ఢిల్లీ, మే 14 : ఇండియా ప్రభుత్వము చేనియమింపబడిన ఆహారధాన్యాల దరియాపు కమిటీ తమ నివేదికను సమర్పించుచు నిట్లు వ్రాసెను.

ప్రస్తుతము దేశములోని ప్రయిటేటు వర్తక వ్యాపారము నమ్మకంగా నాగుట లేదు కనుక, ఇండియాలో ధాన్యాలవిషయములో పూర్తిగా కంట్రోళ్ళను తొలగించుటకు తగిన తరుణమింకా రాలేదు.

1951 సంవత్సరమునకు భారతదేశము ఆహారధాన్యాంవిషయములో స్వయంసమర్థముగా ఉండవలెనను లక్ష్యముతో పని చేయవలసియున్నది. కనుక, యిప్పటినుండియు కంట్రోళ్ళను తొలగించుచుండవలెను కాని యీ పరివర్తనకాలములో పెద్దనగరములందు రేషనుకార్డులపద్ధతి ఉండితీరవలెను. ఆహారధాన్యాలమీద అమ్మకపు పన్ను ఉండకూడదు. తోకవ్యాపారస్థులను తొలగించాలి. చిల్లర వ్యాపారునుని కమీషను తగ్గించాలి. ధాన్యములను జాలప్రమాణంగా అమ్మడం రేషను కంట్రోలు కార్యక్రమమును యీ క్రింది రీతిగా పడలించవలెను. (1) రేషను కార్డులు అమలులోనున్న ప్రాంతాలలో 14 ఔన్సులు మొదలు 16 ఔన్సులవరకు ప్రజలకు అలవాటైన ధాన్యములను సప్లయి చేయవలెను (2) ధాన్యాలతోబాటు ఇతర ఆహార పదార్థములను అనగా గోధుమ పిండి పప్పులు సప్లయి చేయవలెను.

(3) మనిషి మనిషికి రేషనుకార్డుపద్ధతి తీసి వీసి కుటుంబమున కొకరేషనుకార్డు ఏర్పాటుచేయవలెను.

(4) ఆహార వ్యవహార పరిపాలనయందు ప్రజాప్రముఖులకు ఎక్కువ పన్నిహిత సంబంధము ఏర్పడవలెను.

(5) ప్రజలకు అమ్మబడే ఆహారధాన్యములు వల తగ్గించబడవలెను.

(6) ఒకేరకపు ఆహారధాన్యముల ప్రాముఖ్యత్వైంటుధరలు ఒకదానికొకటి పరస్పర సంబంధంకలవై యుండవలెను.

శ్రీన

1950-1951 సంవత్సరమునకు ఫలితములు

ఏ పుస్తకం పెట్టైనా వెలుగులోనూ మీ పేరు అడ్రసుతో ఒక కార్డు వ్రాయండి. పేరు మీకు రాబోవు 12 నెలల ఫలితాలు వివరముగా వ్రాసి రు 1-4-0 లకు వీ. పి. పి. గా పంపుతాము. పోస్టేజి వేరు. సదరు ఫలితములో వ్యాపారములో లాభనష్టాలు, ప్రమోషను, ఉద్యోగం జరిగే, సంతానం, వివాహం, సుఖము, శరీర వ్యాధులు మున్నగు విషయము లుండును. దుష్టగ్రహములనుండి రక్షణ పొందుటకు అవసరమైన సూచనలు కూడ పంపబడును. మీ నక్షత్రం చూచినచో, మా ఫలితము సత్యము తెలియగలదు.

Pt. Dev Dutt Shastri Raj Jyotishi, (A. P. M)
Kartarpur (E P)

స్పీడ్ బర్డ్ సర్వీసులు



ఆరు ఖండాలకు ప్రయాణ కాలాన్ని తగ్గిస్తాయి

ఆరు ఖండాలలోనూ 51 దేశాలమధ్య క్రమంగా పాకుతున్న స్పీడ్ బర్డ్ సర్వీసులమూలంగా మీకు అనేక గంటలు, అనేక రోజులు, ఒకప్పుడు అనేక వారాల అమూల్యమైన ప్రయాణకాలం కలిసివస్తుంది.

గమ్యస్థానానికి ఒక్క టిక్కెట్టుతో మీరు కాలవిలంబ లేకుండా సత్వరం సుఖంగా ప్రయాణం చేయవచ్చు. భోజన సదుపాయం కలదు: ఇతర సౌకర్యాల సందర్భంలో మీరు అడవంగా పొమ్ము చెల్లించ వనవసరంలేదు. స్పీడ్ బర్డ్ సర్వీసువారి 31 సంవత్సరాల సేవానుభవాలకు ఇదే నిదర్శనం.

ఈ క్రింది ప్రదేశాలకు ఇప్పుడే బుక్కుచేసుకొండి:

హాంగ్‌కాంగ్ . ఆస్ట్రేలియా
సింగపూర్ . న్యూజీలెండ్

వివరాలకు, మరియు బుక్కింగులకు అన్ని ప్రధాన నగరాలలోని బుక్కింగ్ ఏజెంట్లనుండి, లేక:

బొంబాయి:—బి.ఓ.ఎ.సి. ఏర్ బుకింగ్ సెంటర్, ది తాజ్‌మహల్ హోటల్. టెలిఫోన్. 35815.

కొలంబో:—జేమ్స్ ఫ్రేజర్ అండ్ కో. లిమిటెడ్ (ట్రాఫిక్ హాండ్లింగ్ ఏజెంట్లు), 63, క్వీన్స్‌స్ట్రీట్. టెలిఫోన్: 2268.

కలకత్తా:—బి.ఓ.ఎ.సి. ఏర్ బుకింగ్ సెంటర్, 41, చౌరింఘీ (మిడిల్‌టన్ స్ట్రీట్‌లోనికి ప్రవేశమార్గం). టెలిఫోన్: పి. కె. 3670/5.

గ్రేట్ బ్రిటన్ - యు.ఎస్.ఏ. - బెర్ముడా - కెనడా - వెస్ట్‌ఇండీస్ - మధ్య అమెరికా - దక్షిణ అమెరికా - మధ్యప్రాచ్యం - పశ్చిమ ఆఫ్రికా - తూర్పు ఆఫ్రికా - దక్షిణ ఆఫ్రికా - పాకిస్థాన్ - ఇండియా - సిలోన్ - ఆస్ట్రేలియా - న్యూజీలెండ్ - దూరప్రాచ్యం - జపాన్.

(బి. ఓ. ఏ. సి. మీ విషయం శ్రద్ధగా గమనిస్తుంది.

FLY BY B·O·A·C

బి.ఓ.ఏ.సి. విమానాలద్వారా సంచరించండి

కాంటాస్ ఎంపైర్ ఏర్‌వేస్ లిమిటెడ్, పాన్ ఆఫ్రికన్ ఏర్‌వేస్ మరియు లాస్టుక్ ఫ్లైట్ ఏర్‌వేస్ లిమిటెడ్‌తో కలసి బ్రిటిష్ ఓవర్‌సీస్ ఏర్‌వేస్ కార్పొరేషన్.

శ్రీ రామాంజనేయ పూర్ణయాత్రా స్పెషల్ ట్రైన్ సర్వీసు కం. కాకినాడ.

ఉత్తరాదియాత్రలు.

24 క్షేత్రములు **30 దినములు**

రోజునకు సరాసరి ఖర్చు 1-8 రు 162/-లు మాత్రమే.

27-5-1950 నేటి రాత్రి 6 గంటల 10 నిముషములకు కాకినాడనుండి బయలుదేరును.

హరిద్వారే, కేదార్, బదరీ, ఢిల్లీ, అలహాబాదు, ప్రయాగ, కాశీ, గయా, కలకత్తా, జగన్నాథం, సింహాచలం మొదలగు పుణ్యక్షేత్రములకు చేరును.

ప్రయాణము అవసరమైనచోట నున్నందున 22-5-1950 నేటి లోపుగా ఈక్రింది అడ్రసుకు టిక్కెట్టు 1-8 రు 25/-లు అడ్వాన్సు పంపండి మీ సీటును రిజర్వుచేసికొనుడు.

పూర్తి వివరములకు: విస్సా కొండయ్య, అగ్రహారం, కాకినాడ, తూర్పుగోదావరిజిల్లా.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడుఅండ్ బ్రదర్స్

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

పుంథలోణము బ్రాంచి: 7, పాపంగపాడి రోడ్, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 16 పుళియంపిళ్లైవీధి, తెప్పకుళం. P.O

రాష్ట్రంలో ఆహార నేరములు

మదరాసు, మే 13: రాజధానిలో ఉత్తర ఆర్కాటు, బళ్లారి, చిత్తూరు, చెంగల్పట్టు, తంజావూరు, తిరునల్వేలి జిల్లాలతప్ప ఆహార ఉల్లంఘనకు పంపిణీచేసిన 692 కేసులు మార్చి 31 లోపు అంతమైన వారములో కడపజిల్లాలో చేరినవి. ఇందులో కర్నూలుకు 3, దక్షిణ ఆర్కాటు, కృష్ణాజిల్లాలకు చేరి 4, పశ్చిమ గోదావరికి 8, గుంటూరుకు 9, నెల్లూరు విశాఖపట్నం జిల్లాలకు చేరి 14, కడపకు 20, తూర్పు గోదావరికి 30, మధురకు 35, మలబార్‌కు 40, రామనాథపురమునకు 49, తిరుచినాపల్లికి 58, దక్షిణ కనరాకు 59, కోయంబత్తూరుకు 104, మదరాసునగరం 112, సేలంజిల్లాకు 129. చెందియున్నవి. నీలగిరి, అనంతపురంజిల్లాలలో ఏమీ లేవు.

వీరిలో 479 మందికి రు 1 నుండి 49 వరకు, 74 మందికి రు 50 నుండి రు 99 వరకు, 21 కేసులలో రు 100 నుండి 199 వరకు, 18 కేసులలో రు 200 నుండి రు 499 వరకు 2 కేసులలో రు 500 అంతకుమించిన జుల్మానాలు విధించిరి.

29 నుండికి నెలలోపు, 30 నుండికి నెల నుండి 3 నెలలవరకు ఇద్దరికి 3 నెలలనుండి 6 నెలలవరకు శిక్షలు విధించిరి. వీరములు రుజువు కానందున 25 మంది విడుదలచేయబడిరి. 12 కేసులను ఉపసంహరించుకొనిరి.

ఈక్రిందివారికి కఠిన శిక్షలు విధించిరి.

